


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 21-08-2026 | సంపుటి - 31 | సంచిక - 88 | రూ : 4 | పేజీలు: 8


## రైళ్లు వెళ్లిపోతుంటే చూస్తూ ఉండాలా?

### ప్రయాణికులు మరో స్టేషన్‌కు వెళ్లి ఎక్కాలా!



- కొవిడ్ ముందున్న స్టాపేజీలన్నీ పునరుద్ధరించాలి
- కొత్తగా కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సిందే
- రైల్వే శాఖ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర ఎంపీలు

హైదరాబాద్: 'పట్టణాల మీదుగా రైళ్లు దూసుకెళ్తుంటే ప్రయాణికులు వాటిని చూస్తూ ఉండాలా? లగేజ్‌తో, పిల్లలతో మరో పెద్ద పట్టణం వెళ్లి రైలు ఎక్కాలా? కొవిడ్ సమయంలో తొలగించిన రైళ్ల స్టాపేజీలను, నిర్మాణ, అభివృద్ధి పనుల పేరుతో ఎత్తివేసిన హాల్ట్‌లను ఎందుకు పునరుద్ధరించడం లేదంటూ రాష్ట్ర ఎంపీలు రైల్వే శాఖ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదలు పెట్టి 20 ఏళ్లయినా కొత్త ప్రాజెక్టుల పనులు తీవ్ర జాప్యమవుతున్నాయని, ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. జోన్ పరిధిలోని రాష్ట్రాల ఎంపీలతో ద.మ.రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ రైల్ నిలయంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, భాజపా, భారాసలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు హాజరయ్యారు. జీఎం తొలుత అభివృద్ధి ప్రాజెక్టుల స్థితిగతులను వివరించారు. అనంతరం ఎంపీలు ఒక్కొక్కరు తమ నియోజవర్గ పరిధితోపాటు.. రాష్ట్ర అంశాలపై మాట్లాడారు. కాజీపేట కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలని ఎంపీలు గట్టిగా డిమాండ్ చేశారు. 'తెలంగాణలోని పలు పట్టణాల్లో రైళ్ల స్టాపేజీలను తొలగించారు. ఒకవైపు రైళ్ల వేగం పెంచుతున్నామని చెబుతూనే, మరోవైపు చిన్న పట్టణాలకు గతంలో ఉన్న రైలు సౌకర్యాన్ని దూరం చేయడం సరికాదు' అని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, వేం నరేందర్‌రెడ్డి, బలరాంనాయక్, సురేశ్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, కడియం కావ్య, రఘురాంరెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డి, డీకే అరుణ, రఘునందన్‌రావు, జి.నగేష్, వద్దిరాజు రవిచంద్రతో పాటు **తరువాయి 2లో**

## మంత్రి సురేఖ కుమార్తె వ్యాఖ్యలపై

## ముఖ్యమంత్రి ఆగ్రహం

- అధిష్ఠానం సైతం సీరియస్!
- చర్యలకు అవకాశం
- ఉపముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడిన సీఎం?



హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. సమ్మక్కసారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ

**తరువాయి 2లో**

## ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై

## 100 కి.మీ వేగంతో వందే భారత్..

### ఇదే తొలిసారి



- చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారి వందే భారత్ 100 కి.మీ వేగం
- కత్రా-బనిహాల్ మధ్య 111 కిమీ మార్గంలో గరిష్ఠ వేగం
- గతంలో ఈ మార్గంలో గరిష్ఠ వేగం 75-85 కి.మీ మాత్రమే
- వేగం పెరగడంతో తగ్గిన ప్రయాణ సమయం
- కశ్మీర్‌లో పర్యాటకం, వాణిజ్యానికి ఊతం

ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా పేరున్న చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారిగా వందే భారత్ రైలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో

**తరువాయి 2లో**

## 'స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు'..

## కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్



- 1937 నిర్ణయం దేశ విభజనకు బీజం వేసిందన్న అమిత్ షా
- ఆ నిర్ణయంతో ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చిందని విమర్శ
- బంకించంద్రుడి రచనను కాంగ్రెస్ అవమానిస్తోందని షా ఆరోపణ
- పూర్తి వందేమాతరంతో దేశ ఐక్యత బలోపేత మవుతుందన్న షా
- రాహుల్ నాయకత్వంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని విమర్శ

**2లో**

## ఆధార్ యాప్‌కు 5 కోట్ల డౌన్‌లోడ్లు..

## ఐటీ శాఖ కీలక ప్రకటన

- 5 కోట్ల డౌన్‌లోడ్ల మైలురాయిని దాటిన mAadhaar యాప్
- యాప్ ద్వారా లక్షల్లో మొబైల్, అడ్రస్ అప్‌డేట్లు
- ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ కోసం 200 సంస్థలతో యూఐడీఏఐ ఒప్పందం
- వినియోగదారుల గోప్యతకు ప్రాధాన్యత ఇస్తూ కొత్త విధానాలు
- డిజిటల్ ఇండియాలో భాగంగానే ఈ చర్యలని తెలిపిన కేంద్రం



దేశవ్యాప్తంగా డిజిటల్ సేవలను వినియోగించుకోవడంలో ప్రజలు చూపిస్తున్న ఆసక్తికి mAadhaar యాప్ ఆదరణ నిదర్శనంగా నిలుస్తోంది. ఈ యాప్ డౌన్‌లోడ్ల సంఖ్య 5 కోట్ల మైలురాయిని దాటినట్లు కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ నేడు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆధార్ సేవలను సులభంగా, వేగంగా పొందేందుకు ప్రజలు డిజిటల్ మాధ్యమాల వైపు మొగ్గు చూపుతున్నారని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. ఈ యాప్ ద్వారా ఆధార్ నంబర్ హోల్డర్లు తమ స్మార్ట్‌ఫోన్ నుంచే అనేక సేవలను పొందుతున్నారు. ఇందులో మొబైల్ నంబర్ అప్‌డేట్, చిరునామా మార్పు, ఈమెయిల్ ఐడీ జతచేయడం, బయోమెట్రిక్ లాక్/అన్‌లాక్, ఈఆధార్ డౌన్‌లోడ్ వంటివి ఉన్నాయి. ఇప్పటివరకు ఈ యాప్ ద్వారా 60 లక్షల మందికి పైగా **తరువాయి 2లో**

## చవక డ్రోన్లతో భయానక యుద్ధాలు

### ఇది ఆమోదయోగ్యం కాదు: ఐరాస

- సాధారణ పౌరులు, సహాయక సిబ్బందిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యం చేసుకుంటున్నారని వెల్లడి
- దాడి చేసేవారికి జవాబుదారీతనం లేకుండా పోతోందని ఆవేదన
- ఉక్రెయిన్, సూడాన్, గాజా వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందన్న ఐరాస



చవకగా లభించే ఆయుధ డ్రోన్లు ఆధునిక యుద్ధ స్వరూపాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయని, ఇది ఒక భయానక వాస్తవానికి (డిస్టోపియన్ రియాలిటీ) దారితీస్తోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ డ్రోన్ల వల్ల సుదూర ప్రాంతాల నుంచి సాధారణ పౌరులు, మానవతావాద సిబ్బందిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకునే ప్రమాదం పెరిగిపోయిందని ఐరాస సహాయ విభాగం చీఫ్ టామ్ ఫ్లెచర్ హెచ్చరించారు. ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా ఉక్రెయిన్ నుంచి ఆయన

**తరువాయి 2లో**

## మత్స్యకారుల గల్లంతుపై చంద్రబాబు సీరియస్..

## ఎస్‌వోపీ అమలు చేయాలని ఆదేశం

- కోనసీమ మత్స్యకారుల గల్లంతుపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన ఎస్‌వోపీ అమలు చేయాలని అధికారులకు ఆదేశం
- మత్స్యకారుడు అప్పన్న కోసం గాలింపు ముమ్మరం చేయాలన్న హోంమంత్రి అనిత
- కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న విస్తృత గాలింపు చర్యలు
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వ భరోసా



**2లో**

# మంత్రి సురేఖ కుమార్తె వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి ఆగ్రహం

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బుధవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. దిల్లీలో ఉన్నప్పుడే కొందరు ముఖ్యనాయకులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రితోనూ, మరికొందరు మంత్రులతోనూ మాట్లాడినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ బుధవారం మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలినని గురువారం సమాచారం ఇచ్చారు. ఇదే సమయంలో మంత్రి మాజీ ఓఎస్డీ సుమంత్‌పై గురువారం కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో ఇతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఆ సమయంలో పార్టీలోని కొందరి జోక్యంతో పరిస్థితి సద్దుమణిగినా, తాజా పరిణామాల్లో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఇలాంటి వ్యవహారాల్లో ఆచితూచి అడుగేయాలనే అభిప్రాయం కూడా పార్టీలో కొందరు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ వ్యవహారం రానున్న రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

## పంటలు వేసేటప్పుడు రైతులు ఆలోచన చేయాలి: ఉత్తమ్



హుజూర్‌నగర్: 'నాగార్జునసాగర్‌లో నీరు లేదు. 31 శాతం వర్షం లోటు ఉంది. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లోనూ అంతంత మాత్రంగానే వర్షాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రైతులు పంటలు వేసేటప్పుడు ఆలోచన చేయాలి' అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, హుజూర్‌నగర్, చింతలపాలెం, నేరేడుచర్ల, పాలకవీడులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఎంబీసీ ఎత్తిపోతల పథకం నిర్మిత ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడారు. 'ప్రస్తుతం ఉన్న నీటితోనే పంటలను కాపాడుకోవాలి. మంచి నీటి అవసరాలకు ఉపయోగించుకోవాలి. ఈ పరిస్థితుల్లో నీటిని జాగ్రత్తగా పొదుపుగా వాడుకోవాలి' అని పేర్కొన్నారు.

## ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై 100 కి.మీ వేగంతో వందే భారత్

(మొదటిపేజీ తరువాయి)
ప్రయాణించింది. కత్రా బనిహాల్ రైలు మార్గంలో గరిష్ఠ వేగ పరిమితిని 100 కిలోమీటర్లకు పెంచేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ వేగంతో రైలు నడిచింది. జమ్మూ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఉచిత్ సింఘాల్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. వేగం పెరగడంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు జమ్మూకశ్మీర్ మధ్య రైలు కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. శ్రీ మాతా వైష్ణోదేవి కత్రా నుంచి బనిహాల్ వరకు ఉన్న 111 కిలోమీటర్ల కొత్త బ్రాడ్‌గేజ్ రైలు మార్గంలో రైళ్లను గరిష్ఠంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు అనుమతి లభించింది. ఇంతకుముందు కత్రా సంగల్దాన్ మార్గంలో గరిష్ఠ వేగం 85 కిమీ, సంగల్దాన్‌బనిహాల్ మార్గంలో 75 కి.మీగా ఉండేది. అన్ని నిర్దేశిత భద్రతా ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే వేగాన్ని పెంచేందుకు అనుమతి ఇచ్చినట్లు నార్తర్న్ రైల్వే తెలిపింది. కొత్త వేగ పరిమితితో కత్రా నుంచి బనిహాల్ మధ్య ప్రయాణ సమయం మరింత తగ్గనుంది. దీంతో ప్రయాణికులకు వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. రైలు కనెక్టివిటీ మెరుగుపడటంతో పర్యాటకం, వాణిజ్యం, స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని చీనాబ్ రైల్ బ్రిడ్జి ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా గుర్తింపు పొందింది. ఇది చీనాబ్ నదీ మట్టానికి 359 మీటర్లు (1,178 అడుగులు) ఎత్తులో నిర్మించారు. ఈ వంతెన ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తులో ఉండటం విశేషం. దీని పొడవు సుమారు 1,315 మీటర్లు. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ ఆర్చ్ బ్రిడ్జి బలమైన గాలులు, భూకంపాలను తట్టుకునేలా రూపొందించారు.

## చవక డ్రోన్లతో భయానక యుద్ధాలు.. ఇది ఆమోదయోగ్యం కాదు: ఐరాస

(మొదటిపేజీ తరువాయి)
మాట్లాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ యుద్ధాల పరిధిని విస్తరింపజేస్తూ, దాడులకు పాల్పడేవారిలో జవాబుదారీతనాన్ని బలహీనపరుస్తోందని అన్నారు. దాడుల్లో ఇప్పటివరకు దాదాపు 1,000 మంది సహాయక సిబ్బంది మరణించడం లేదా గాయపడటం జరిగిందని, ఈ హింసను తాము ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఇటీవల దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్‌లో పర్యటించిన ఫ్లెచర్, అక్కడి పరిస్థితిని వివరించారు. సాధారణ పౌరులపై డ్రోన్ దాడులకు ఖేర్సన్ కేంద్రంగా మారిందన్నారు. ఉక్రెయిన్, సోమాలియా, సూడాన్, గాజా, లెబనాన్ వంటి దేశాల్లో ఈ భయానక భవిష్యత్తు ఇప్పటికే రోజువారీ వాస్తవంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖేర్సన్‌లోని ఒక ఆసుపత్రిపై కేవలం 300 డాలర్ల విలువైన డ్రోన్‌తో దాడి చేసి తీవ్ర నష్టం కలిగించారని, ఇది చవకైన ఆయుధాల లభ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. అక్కడ ఆసుపత్రి వార్డులను రక్షణ కోసం భూగర్భంలోకి తరలిస్తున్నారని తెలిపారు. దాడులు చేసే వారికి శిక్ష పడదనే ధీమా పెరిగిపోతోందని, దాడి చేసే ముందు డ్రోన్ ఆపరేటర్లు తమ లక్ష్యాలను స్పష్టంగా చూసే అవకాశం ఉంటుందని ఫ్లెచర్ వివరించారు. "మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకునే వ్యక్తిని లేదా ఆహారం పంపిణీ చేసే సహాయక కార్యకర్తను చంపే ముందు, వారు డ్రోన్‌తో స్పష్టంగా చూసి దాడి చేస్తున్నారు" అని ఆయన అన్నారు. టెక్నాలజీ మానవత్వాన్ని, జవాబుదారీతనాన్ని అధిగమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఫ్లెచర్ అన్నారు. డ్రోన్లను తయారుచేస్తున్న, సరఫరా చేస్తున్న కంపెనీలు, ప్రభుత్వాలు అంతర్జాతీయ మానవతా చట్టాలకు కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో కేవలం ఆందోళన వ్యక్తం చేస్తే సరిపోదని, తక్షణ చర్యలు అవసరమని ఆయన స్పష్టం చేశారు.

## స్వాతంత్య్ర సమరయోధులను అవమానిస్తున్నారు..

వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు. "1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది" అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. "వందేమాతరం" అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్య్ర సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్య్రం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు. కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం

## మత్స్యకారుల గల్లంతుపై చంద్రబాబు సీరియస్..

## ఎస్‌వోపీ అమలు చేయాలని ఆదేశం

(మొదటిపేజీ తరువాయి)
బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారుల గల్లంతు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాదని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన ప్రామాణిక కార్యాచరణ విధానం (SOPStandard Operating Procedure) అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై గురువారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, గాలింపు చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు పలు కీలక ప్రశ్నలను అధికారులపై సంధించారు. "బోటులో ట్రాన్స్‌పాండర్ ఏమైంది? ఆ బోటు ఒక్కటే ఎందుకు వేటకు వెళ్లింది? గల్లంతైనట్లు సమాచారం ఎప్పుడు అందింది? గాలింపు చర్యలు ఎప్పుడు ప్రారంభించారు?" అంటూ లోతుగా ఆరా తీశారు. కేవలం ఘటన జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ నెల 3వ తేదీన అల్లవరం మండలం ఓడలరేవు తీరం నుంచి ఏడుగురు మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లారు. సాధారణంగా 10 రోజుల్లో తిరిగి రావాల్సి ఉండగా, గడువు దాటినా వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. దీంతో మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గల్లంతైన బోటులో 15 రోజులకు సరిపడా రేషన్, వెయ్యి లీటర్ల డీజిల్ ఉన్నాయని, ప్రాథమిక సమాచారం ప్రకారం బోటు విశాఖ లేదా పారాదీప్ వైపు వెళ్లి ఉండవచ్చని జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక లోపాలు, భద్రతా వైఫల్యాలపై దృష్టి సారించాలని సూచించారు. గల్లంతైన మత్స్యకారుల వివరాలు: కోపనాతి రామకృష్ణ (కొమరగిరిపట్నం), సంఘాని తాతారావు (బలుసుతిప్ప), పాలెపు శాంతారావు (ఓడలరేవు), ఏసుదాస్ (అడగట్లపాలెం), కొల్లాటి శ్రీనివాస్ (ఓడలరేవు), కాటాడి సతీశ్ (పశువులంక), కర్రి రాముడు (నక్క రామేశ్వరం). వీరి ఆచూకీ కోసం అధికారులు అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారు.

## ఆధార్ యాప్‌కు 5 కోట్ల డౌన్‌లోడ్లు..

## ఐటీ శాఖ కీలక ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)
తమ మొబైల్ నంబర్‌ను, 15 లక్షల మందికి పైగా చిరునామాలను, 23 లక్షల మందికి పైగా ఈమెయిల్ ఐడీలను అప్‌డేట్ చేసుకున్నారు. దీనివల్ల ఆధార్ కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండానే పనులు పూర్తి చేసుకుంటున్నారు. మరోవైపు, ఆధార్ వినియోగంలో గోప్యత, భద్రతను మరింత పెంచేందుకు యూఐడీఏఐ ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ విధానాన్ని విస్తృతం చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 200కు పైగా సంస్థలను ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ సీకింగ్ ఎంటైటీస్ (OVSEs)గా ఆన్‌బోర్డ్ చేసింది. ఈ సంస్థలు క్యూఆర్ కోడ్, డిజిటల్ సంతకంతో కూడిన డాక్యుమెంట్ల ద్వారా ఆధార్ వెరిఫికేషన్‌ను పూర్తి చేయగలవు. దీనివల్ల యూఐడీఏఐ సెంట్రల్ డేటాబేస్‌తో రియల్ టైమ్ కనెక్టివిటీ అవసరం ఉండదు. ఆఫ్‌లైన్ విధానంలో వినియోగదారులు తమకు అవసరమైనంత సమాచారాన్ని




మాత్రమే పంచుకునే వీలుంటుంది. తద్వారా వ్యక్తిగత గోప్యతకు మరింత భద్రత లభిస్తుంది. ఈ నూతన విధానాలు ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' లక్ష్యానికి, ప్రజల జీవన ప్రమాణాలను సులభతరం చేసేందుకు దోహదపడతాయని

## రైళ్లు వెళ్లిపోతుంటే చూస్తూ ఉండాలా?

హైదరాబాద్: 'పట్టణాల మీదుగా రైళ్లు దూసుకెళ్తుంటే ప్రయాణికులు వాటిని చూస్తూ ఉండాలా? లగేజ్‌తో, పిల్లలతో మరో పెద్ద పట్టణం వెళ్లి రైలు ఎక్కాలా? కొవిడ్ సమయంలో తొలగించిన రైళ్ల స్టాపేజీలను, నిర్మాణ, అభివృద్ధి పనుల పేరుతో ఎత్తివేసిన హాల్ట్‌లను ఎందుకు పునరుద్ధరించడం లేదంటూ రాష్ట్ర ఎంపీలు రైల్వే శాఖ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదలు పెట్టి 20 ఏళ్లయినా కొత్త ప్రాజెక్టుల పనులు తీవ్ర జాప్యమవుతున్నాయని, ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. జోన్ పరిధిలోని రాష్ట్రాల ఎంపీలతో ద.మ.రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ రైల్ నిలయంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, భాజపా, భారాసలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు హాజరయ్యారు. జీఎం తొలుత అభివృద్ధి ప్రాజెక్టుల స్థితిగతులను వివరించారు. అనంతరం ఎంపీలు ఒక్కొక్కరు తమ నియోజవర్గ పరిధితోపాటు..రాష్ట్ర అంశాలపై మాట్లాడారు. కాజీపేట కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలని ఎంపీలు గట్టిగా డిమాండ్ చేశారు. 'తెలంగాణలోని పలు పట్టణాల్లో రైళ్ల స్టాపేజీలను తొలగించారు. ఒకవైపు రైళ్ల వేగం పెంచుతున్నామని చెబుతూనే, మరోవైపు చిన్న పట్టణాలకు గతంలో ఉన్న రైలు సౌకర్యాన్ని దూరం చేయడం సరికాదు' అని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, వేం నరేందర్‌రెడ్డి, బలరాంనాయక్, సురేశ్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, కడియం కావ్య, రఘురాంరెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డి, డీకే అరుణ, రఘునందన్‌రావు, జి.నగేష్, వద్దిరాజు రవిచంద్రతో పాటు ఏపీ ఎంపీలు బస్తిపాటి నాగరాజు (కర్నూలు), కేశినేని శివనాథ్ (విజయవాడ) హాజరయ్యారు. సమావేశం లోపల, అనంతరం మీడియా సమావేశంలోనూ ఎంపీలు విడివిడిగా మాట్లాడారు.

*** ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలకు కేంద్ర నిధులే: డీకే అరుణ**

రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వకపోయినా ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలను కేంద్రమే 100 శాతం నిధులతో నిర్మించేలా నిర్ణయం జరిగింది. డీపీఆర్ పూర్తయిన కృష్ణావికారాబాద్, గద్వాలడోర్నకల్ కొత్త రైల్వే లైన్లలో పనులు చేపట్టాలి.

*** ఎంఎంటీఎస్‌ను మెరుగుపరచాలి: ఈటల రాజేందర్**

తెలంగాణలో ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నందున ఆయా ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడపాలి. హైదరాబాద్‌లో ఎంఎంటీఎస్ రైళ్ల సేవలు సంతృప్తికరంగా లేవు. వాటిని మెరుగుపరచాలి.

*** బుల్లెట్ రైలు ఎలైన్‌మెంట్ ఖరారు కాలేదు: రఘునందన్‌రావు**

బుల్లెట్ రైలు ఎలైన్‌మెంట్ అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది కాదు. కేంద్రం, రైల్వేశాఖ నిర్ణయిస్తాయి. అది ఇంకా ఖరారు కాలేదు. ఈదులనాగులపల్లిలో 500 ఎకరాల్లో రైల్వే టెర్మినల్ నిర్మించాలి. అమృత్‌భారత్ స్టేషన్ల పనుల్ని వేగవంతం చేయాలి.

# తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి

*** చింతల్ సర్కిల్ ఉప కమిషనర్ స్పందన**




జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని చింతల్ సర్కిల్ ఉప కమిషనర్ స్పందన అన్నారు. గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్పరిధిలోని గాంధీనగర్లో గల ఠాగూర్స్ హైస్కూల్లో దోమల నివారణ వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీనగర్లోని పలు వీధులలో పర్యటించి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండారి సాయికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. కూలర్లు,పులతొట్టిలలో, టైర్లలో,డ్రమ్ములలో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల భారీన పడే ప్రమాదం ఉందన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండారి సాయికుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అఫిసర్ కవిత, వార్డు ఎంటామాలజీ సూపర్వైజర్ మహమ్మద్ అబ్దుల్ రజాక్, పిక్సెల్ ఎంటర్ ప్రైజేస్ మేనేజింగ్ డైరెక్టర్ బండారి నేహా , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ లో ఉద్యోగ మేళా



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: ఆదర్శ ఆటో మోటివ్స్ సంస్థ నందు మహబూబాబాద్ పరిధిలో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశాలు కల్పించుటకు, తేది: 22.08.2026 న జిల్లా ఎంప్లాయ్మెంట్ కార్యాలయం, మహబూబాబాద్ నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ ఆటో మోటివ్స్ కంపెనీలో గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డ్రైవర్, ఆఫీస్ బాయ్స్, సర్వీస్ అడ్వైసర్, వర్క్ మేనేజర్,వాష్ బాయ్స్,కస్టమర్ కేర్, పోస్టుల కోసం అభ్యర్థులు 18 30 సంవత్సరాలు (పురుషులు ) మధ్య వయసు కలిగి ఇంటర్మీడియట్ / ఏదైనా డిగ్రీ, ఐ.టి.ఐ /డిప్లొమా ఇన్ మెకానిక్ అర్హతలతో,ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 22.08.2026న ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయ్మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు విద్యార్హత సర్టిఫికేట్లతో, వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా సర్పంచ్ దాము



అక్కన్నపేట , ప్రజాస్ఫూర్తి. : అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామ సర్పంచ్ పాండ్రాల దాము గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా మారారు. మండలంలో గౌరవెల్లి గ్రామం విస్తీర్ణంలో చాలా పెద్దది. దీంతో గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గమనించిన సర్పంచ్ దాము గ్రామపంచాయతీ డ్రైవర్ కాస్త అలసటగా ఉండడంతో ఆయనను సేద తీరమని చెప్పి తానే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ నడుపుతూ గ్రామమంతా తిరుగుతూ గడ్డి మందు, దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు నిత్యం ఎంతో కష్టపడతారని అన్నారు. వారి కష్టాన్ని ప్రతి సర్పంచ్ గుర్తించాలని సూచించారు. గ్రామ సిబ్బందిని ఎవరు నిందించిన ఊరుకునేది లేదన్నారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ముందుండి చూసుకుంటానని, సర్పంచ్ గా అది నా బాధ్యత అని సూచించారు. పేద కుటుంబంలో పుట్టి, అనేక ఇబ్బందులు పడి సర్పంచ్ గా గెలిచానని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ముందుండి నడిపిస్తానని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అలాగే ప్రతి సర్పంచ్ గ్రామపంచాయతీ సిబ్బందిని గౌరవించాలని గ్రామస్తులు కూడా వారితో మర్యాదగా మెదులుకోవాలని అన్నారు.

# ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి పునాది

**కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు గజ్జెల రాజు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: దేశంలో సాంకేతిక విప్లవానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ వేసిన పునాదులు ఎంతో కీలకమైనవని కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు గజ్జెల రాజు అన్నారు. బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లా బాల్రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండెలి శ్రీనివాస్, ఆరుట్ల మహేష్, ఆత్మ డైరెక్టర్లు కొండల్ రెడ్డి, టి శ్రీనివాస్, బీసీ సెల్ ఆగుళ్ల రాజేశం, ఉచ్చుడి బాల్రెడ్డి, ఎస్సీ సెల్ కాంపల్లి శ్రీనివాస్, కొప్పు రమేష్, వేముల సత్యం, మిరుదొడ్డి భాను, రంజాన్ నరేష్, ధీటి నర్సింలు, కర్ణాకర్, గూడెం బాలయ్య, ఆంజనేయులు, షాదుల్ పాప, బాలసాని శ్రీనివాస్, ఏద్దండి మహేందర్, పుల్లూరి రవి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు భాను, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# "అనుమతులు ఇచ్చింది ప్రభుత్వమే.. ఇప్పుడు బాధ్యత ఎవరిది?"

*** రెయిన్బో విస్టాస్ మాజీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి**

కూకట్పల్లి, ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు పొందిన అనంతరం నిర్మించి, ప్రజలు బ్యాంకు రుణాలు, జీవితకాల పొదుపులతో కొనుగోలు చేసిన ఇళ్లను అనంతరం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి, నిర్మాణాలు పూర్తయ్యాక, రిజిస్ట్రేషన్లు జరిపి, ఏళ్ల తర్వాత అదే ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని రెయిన్బో విస్టాస్ మాజీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కూకట్పల్లి ప్రాంతంలోని సర్వే నంబర్లు 81, 101/1, 101/2, 102, 108, 109 నుంచి 111, 112, 289/1 పరిధిలోని పలు బహుళ అంతస్తుల నివాస సముదాయాలను 22ఏ జాబితాలో చేర్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందులో రెయిన్బో విస్టాస్ ఫేజ్ 1లో 450 గృహాలు, రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్లో 2,572 గృహాలు, మెరీనా స్కైలో 1,280 గృహాలు ఉన్నాయని తెలిపారు.

*** ప్రభుత్వ అనుమతులపై నమ్మకంతో ఇళ్లు కొనుగోలు చేశాం**



"ప్రభుత్వంలోని సంబంధిత విభాగాల నుంచి అన్ని అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు జరిగాయి. ప్రభుత్వ అనుమతులపై పూర్తి విశ్వాసంతో ప్రజలు తమ జీవితకాల సంపాదనను పెట్టుబడిగా పెట్టారు. చాలామంది బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని ఇళ్లు కొనుగోలు చేశారు. ఇప్పుడు అదే ఇళ్లను 22ఏ జాబితాలో చేర్చడంతో యజమానుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది" అని మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రభుత్వమే అనుమతులు ఇచ్చింది.. ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించింది.. ప్రజలు బ్యాంకు రుణాలు తీసుకుని ఇళ్లు కొనుగోలు చేశారు. మరి ఇప్పుడు ఆ ఆస్తులను 22ఏలో చేర్చే పరిస్థితి ఎందుకు వచ్చింది? తప్పు జరిగితే దానికి బాధ్యత ఎవరిది?" అని ఆయన ప్రశ్నించారు.

*** ఎమ్మెల్యే కృష్ణారావు చొరవ అభినందనీయం**

22ఏ సమస్యతో ఆందోళనకు గురైన కాలనీ సంఘాలు, నివాసితులు తమ సమస్యను కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారని మధుసూదన్ రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యను ఎమ్మెల్యే కృష్ణారావు స్పందించి, కూకట్పల్లిలో ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి పాల్గొన్న కార్యక్రమంలో వారి దృష్టికి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. ఈ అంశంపై స్పందించిన రెవెన్యూ మంత్రి.. 22ఏ జాబితాలో అధికారుల తొందరపాటుతో కొన్ని తప్పులు జరిగాయని, వాటిని సరిచేస్తామని పేర్కొనడం పట్ల మధుసూదన్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ప్రజల ఆస్తులకు సంబంధించిన ఇంత కీలకమైన అంశంలో అధికారుల తొందరపాటు, తప్పిదాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగించే విషయం. ఒకసారి ప్రభుత్వ రికార్డుల్లోకి వెళ్లిన తర్వాత సామాన్య ప్రజలు తమ ఆస్తుల విషయంలో అనిశ్చితికి గురికావాల్సి వస్తోంది. ఇది పరిపాలనా వ్యవస్థలో సమన్వయం, బాధ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది" అని ఆయన అన్నారు.

**నగరాభివృద్ధిపై దృష్టి పెట్టాలి**

ఇప్పటికే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని, పెరుగుతున్న జనాభా, వాహనాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందని మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వివాదాలను పరిష్కరించడంతో పాటు నగర అభివృద్ధి, రహదారులు, ట్రాఫిక్ నిర్వహణ, మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. "ఇప్పటికే ఇల్లు కొనుగోలు చేసిన సామాన్యుడికి కొత్తగా ఇలాంటి నిబంధనలు, జాబితాల పేరుతో ఆందోళన కలిగించడం సరికాదు. ప్రభుత్వ అనుమతులతో కొనుగోలు చేసిన ఇళ్లపై ప్రజలకు పూర్తి భరోసా కల్పించాలి. 22ఏ అంశాన్ని సమగ్రంగా సమీక్షించి, అధికారుల వల్ల జరిగిన తప్పులను సరిచేసి, నిర్దోషులైన ఆస్తి యజమానులకు న్యాయం చేయాలి" అని మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రజల ఆస్తుల విషయంలో స్పష్టత, పారదర్శకత పాటించి, నగరవాసుల భయాందోళనలను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు భద్రతతో కూడిన జీవనం, నగరానికి అవసరమైన అభివృద్ధి కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని రెయిన్బో విస్టాస్ మాజీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పనితీరు బాగుంది

*** రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట మార్కెట్ కమిటీ పనితీరు అద్భుతంగా ఉందని , మార్కెట్ కమిటి ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి వైబ్రేంట్ యాక్టివ్ గా పనిచేస్తున్నారని రాష్ట్ర ఇరిగేషన్ , పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మార్కెట్ లో మూడు కోట్ల 80లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న పలు రకాల మౌలిక వసతులు , గాల్ వ్యాల్యూమ్ షెడ్, పివి పవర్ ప్లాంట్, రూఫ్ టాప్ సోలార్ నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ నందు రైతులకు ఉచితంగా అల్పాహారం అందించడం, 5/లకు మధ్యాహ్న భోజన వసతి కల్పించడం హర్షనీయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలు చేయాలని మార్కెటింగ్ శాఖ మంత్రికి చెప్తానని అన్నారు. మార్కెట్ లో పనిచేసే కార్మికులకు, సిబ్బందికి ఏకరూప దుస్తులు అందజేయడం, కూల్ వాటర్ సౌకర్యాం కల్పించడం పట్ల అభినందనలు తెలిపారు. సూర్యాపేట మార్కెట్ కమిటీ పనితీరు బాగుందని తాను మళ్ళీ ఒకసారి వచ్చి రెండు గంటల సమయం మార్కెట్లో గడుపుతానని, మార్కెట్ ను పరిశీలిస్తానని ఆయన అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో అభివృద్ధి కోసం 95 లక్షల రూపాయలు అందజేస్తామని, అలాగే మామిడి మార్కెట్ కు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఎస్పి నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సెక్రటరీ ఫజియుద్దీన్, సూర్యాపేట ఆర్డీవో వేణుమాదవ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పాల్గొన్నారు

# కుమ్మరుల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

*** మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ను కలిసిన కుమ్మరి సంఘం నాయకులు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: కుమ్మరి కుల అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముస్తాబాద్ మండల కుమ్మరి సంఘం నాయకులు తెలిపారు. గురువారం ముస్తాబాద్ మండల కుమ్మరి సంఘం ప్రతినిధులు మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ను కలిసి కుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కుమ్మర్ల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమమే తమ ముఖ్యమైన లక్ష్యమని అన్నారు. కుల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలు, సంక్షేమ పథకాల అమలు, హక్కుల పరిరక్షణ గురించి సుదీర్ఘంగా మాట్లాడినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కుమ్మరి సామాజిక వర్గ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం నాయకులు దరిపల్లి వెంకటేష్, గూడూరు శ్రీనివాస్, ఎల్లందుల కనకయ్య, రామచంద్రం, రాములు, మల్లయ్య, గుగ్గిళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల సర్జరీ ఇకపై చాలా సులభం




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ప్రస్తుతం అత్యాధునిక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు ప్రమాదకరమనే అపోహను ప్రజలు వీడాలని యశోద ఆసుపత్రి సోమాజిగూడ కు చెందిన థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొవిడ్ తర్వాత ఊపిరితిత్తుల వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పారు. ఊపిరితిత్తులకు సంబంధించిన అనేక సమస్యలకు ప్రస్తుతం ప్రత్యేక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యశోద ఆసుపత్రి సోమాజిగూడలో పల్మనాలజీ, థొరాసిక్ సర్జరీ సేవలను 24 గంటలూ అందిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ఊపిరితిత్తుల మార్పిడి (లంగ్ ట్రాన్స్ప్లాంట్) సేవలను కూడా ప్రారంభించామని, ఇప్పటికే విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి పలువురు రోగులు కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారని వివరించారు. కొందరు రోగులు శ్వాస తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతూ, ఆయాసంతో జీవన్మరణ పరిస్థితిని ఎదుర్కొంటారని, వారికి లంగ్ ట్రాన్స్ప్లాంట్ ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. క్షయ వ్యాధి కారణంగా ఊపిరితిత్తుల్లో కొంత భాగం దెబ్బతినడం, దగ్గులో రక్తం పడటం, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి సమస్యలకు కూడా శస్త్రచికిత్స అవసరం కావచ్చని తెలిపారు. సాధారణంగా ఒకటి నుంచి రెండు సెంటీమీటర్ల పరిమాణంలో చిన్న కోతలతో శస్త్రచికిత్స చేయడం వల్ల రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనికి మరింత ఆధునిక రూపంగా రోబోటిక్ థొరాసిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చిందని, యశోద ఆసుపత్రిలో ఈ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. గతంలో ఊపిరితిత్తుల శస్త్రచికిత్స అంటే చాలా ప్రమాదకరమని భావించి రోగులు భయపడేవారని, ప్రస్తుతం ఆధునిక వైద్య సాంకేతికతతో ఈ శస్త్రచికిత్సలు సురక్షితంగా నిర్వహించగలుగుతున్నామని డాక్టర్ రోహన్ రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేట, ఖమ్మం ప్రాంతాల నుంచి కూడా పలువురు రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల్లో ఎవరికైనా ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు ఉంటే ఈ సమాచారాన్ని వారికి చేరవేయాలని మీడియా ప్రతినిధులను కోరారు.ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు ఇకపై భయపడాల్సినంత ప్రమాదకరమైనవి కావు. ఆధునిక మినిమల్ ఇన్వేసివ్, రోబోటిక్ థొరాసిక్ సర్జరీలతో సురక్షితంగా చికిత్స అందించవచ్చు. అవసరమైన రోగులకు లంగ్ ట్రాన్స్ప్లాంట్ కూడా సాధ్యమే. సరైన సమయంలో నిపుణులను సంప్రదిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చు" అని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు.

# భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకీ కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు



ప్రజాస్ఫూర్తి, భైంసా : భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు పార్టీ నాయకులు హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశానుసారం, నిర్మల్ జిల్లా డిసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మార్గదర్శకత్వంలో మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఫరూక్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి ఉత్తం భలే రావు, మాజీ ఎంపిటిసి పోశెట్టి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మౌలాకాన్, ధర్మేందర్, రాము, ఖాలీద్ ఖాన్, మాజీ సర్పంచ్ సాయినాథ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకీ కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు



ప్రజాస్ఫూర్తి, భైంసా : భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు పార్టీ నాయకులు హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశానుసారం, నిర్మల్ జిల్లా డిసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మార్గదర్శకత్వంలో మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఫరూక్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి ఉత్తం భలే రావు, మాజీ ఎంపిటిసి పోశెట్టి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మౌలాకాన్, ధర్మేందర్, రాము, ఖాలీద్ ఖాన్, మాజీ సర్పంచ్ సాయినాథ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా స్పోక్స్పర్సన్గా ఏక్కలదేవి ఉమాదేవి నియామకం




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా మహిళా మోర్చా స్పోక్స్పర్సన్ గా ఏక్కలదేవి ఉమాదేవిని నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించినందుకు ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్‌లో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ దేశాభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్‌గాంధీ చేసిన కృషిని ఆయన గుర్తుచేశారు. అలాగే పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు ఫారం 6 ఫారాన్ని అందించి, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని కి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు అలాగే అర్హులైన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు ఐలాపురం బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రవివర్ధన్, గాయాపాక పరమేశ్వర్, భూషపాక ఈశ్వర్ బాబు, బుచ్చాల అనిల్ కుమార్, బర్రె నరేందర్, గాయపాక వెంకటేష్, బర్రె క్రాంతి, బండారు అరుణ, నరాల లక్ష్మి, బర్రె సాయి, బర్రె బాబు బండారు శివ తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ కినివాళులర్పించి రాజీవ్ గాంధీ ఆశయాలు సాధించుదామని ప్రతిజ్ఞ చేశారు.

# భూముల సర్వే పకడ్బందీగా చేపట్టాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా: భూముల సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న భూముల సర్వేపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తి చేసిన భూముల సర్వే, చేయాల్సిన సర్వే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రెవెన్యూ మ్యాపులు లేని గ్రామాల ఇబ్బందులు తొలగించేందుకు చేపట్టిన సర్వేను గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులంతా క్షేత్ర స్థాయిలో సర్వేలో పాల్గొనడంతో పాటు, ఉన్నతాధికారులు సర్వే తీరును పర్యవేక్షించాలన్నారు. అధునాతన పరికరాల ద్వారా సర్వే నిర్వహణ సులభంగా, ఖచ్చితత్వంతో ఉంటుందని అన్నారు. ప్రణాళిక ప్రకారం సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. సర్వే నిర్వహణకు సంబంధించి నూతన ల్యాప్ టాప్ లను అధికారులకు కలెక్టర్ అందజేశారు. అంతకముందు కలెక్టర్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రాంగోపాల్ తో కలిసి ఆర్థిక అక్షరాస్యత అవగాహన, సహాయం, ఆర్థిక అక్షరాస్యత కేంద్రానికి సంబంధించిన గోడ ప్రతులను డీఈవో భోజన్న, డిపిఆర్వో విష్ణువర్ధన్, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ దేవీదాస్, ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్ నరసింహమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, టౌన్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ వేగంగా పూర్తి చేయాలి

*** కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : ఓటర్ల జాబితా సవరణలో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం విచారణ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, బూత్ స్థాయి సూపర్వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నోటీసులు జారీ చేసిన అనంతరం ఏడు రోజుల గడువు ఇచ్చి, ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. నోటీసు అందుకున్న వారి ఫొటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, రాబోయే 30 రోజుల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల



అధికారి కార్యాలయం నుంచి ప్రతిరోజూ పర్యవేక్షణ ఉంటుందని, ఎలాంటి పెండింగ్ లేకుండా పనులు చేపట్టాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించేలా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే

*** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పలువురు పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి



చైతన్య శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, బొజ్జ శంకర్, అల్లి సుభాష్ యాదవ్, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, రేగట్టే లింగస్వామి గౌడ్, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కత్తుల కోటి, పాదం అనిల్, సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కె.వి.ఆర్ సతీష్, కంచర్ల ఆనంద్ రెడ్డి, ముజ్జు, సిద్ధార్థతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**: యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరై మాట్లాడారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వర్షపాతం చాలా తక్కువగా నమోదైందన్నారు. మూసీ నది ప్రాంతంలో ఎల్‌నినో ప్రభావం కొంత మేర తక్కువగా ఉన్నప్పటికీ, భవిష్యత్‌లో నీటి లభ్యతపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, నీటి అవసరం తక్కువగా ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు తెలియజేసారు రైతులు సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా ఆయిల్ ఫామ్, కూరగాయలు, పూల తోటలు వంటి



పంటలపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను వేసుకోవాలన్నారు. వర్షాలు తక్కువగా కురవడం వల్ల రానున్న రోజుల్లో తాగునీటికి కూడా కొరత ఏర్పడే అవకాశం ఉందని సూచించారు. అలాంటి పరిస్థితుల్లో సాగునీరు అందుబాటులో లేకపోతే అధిక నీటి అవసరం ఉన్న వరి వంటి పంటలను సాగు చేసి రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, దృష్టిలో ఉంచుకుని పంటల వేయాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి. వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని తమ భూములకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి హేమలత మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంట సాగు కూరగాయలు, సాగు చేసుకోవాలని వాటి సబ్సిడీ పథకాలను వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున రైతులు కూసుకుంట్ల రామ్ రెడ్డి, యాస రామ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగుచేయాలని అధిక లాభాలు పొందాలని కోరారు. రైతు జక్కిడి కొండల్ రెడ్డి మాట్లాడుతూ బయోగ్యాస్ ప్లాంట్ ను పెద్దకొండూరు గ్రామంలో ఏర్పాటు అవుతున సందర్భంలో రైతులు వరికి బదులుగా బయోగ్యాస్ ప్లాంట్ కీ అవసరమైన నేపియర్ గడ్డిసాగు చేసి అధిక లాభాలు పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, డి ఎల్ పి ఓ డి.ప్రతాప్ నాయక్, జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, హార్టికల్చర్ అధికారి, మసీదుగూడెం సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన హైవే టోల్ గేట్ పనులు

*** వాహనదారుల ఇబ్బందులు నిత్యం ప్రమాదాలు.**

*** పందిల్ల సర్పంచ్, తోడెటి రమేష్**

హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: జాతీయ రహదారి పనులలో భాగంగా టోల్ గేట్ పనులజాప్యంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని టోల్ గేట్ పనులను అధికారులు ఆపివేసి నిర్లక్ష్యం చేస్తున్నారని పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్ ఆరోపించారు. బుధవారం మీడియాతో పందిళ్ళ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న టోల్ గేట్ పనులను పత్రికా విలేకరులతో కలిసి



ఆయన పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని, టోల్ గేట్ పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యానికి వదిలేశారని దీంతో పనులు ఎక్కడికి ఎక్కడ ఆగిపోవడంతో నిత్యం రహదారి వెంబడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. చినుకు పడితే ఎక్కడ గుంతలు అక్కడే ఏర్పడి వాహనాలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి పనులను పూర్తి చేయాలని లేనిచో ఇక్కడి నుండి టోల్ గేటను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని సమస్యకు పరిష్కారం చూపాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి పాఠశాలలో బాలికలకు హెచ్పీవి టీకాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూపాలపల్లి 2 పీహెచ్‌సీ వైద్య బృందం ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో 14 ఏళ్లు నిండిన బాలికలకు గురువారం హెచ్పీవి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డా. కే. స్వాతి (ఎంఎల్పీహెచ్) ఆధ్వర్యంలోని వైద్య బృందం హెచ్పీవి టీకా ప్రాధాన్యత, ప్రయోజనాలు, గర్భాశయ క్యాన్సర్ నివారణలో దాని పాత్రపై బాలికలకు అవగాహన కల్పించింది. అనంతరం అర్హత కలిగిన బాలికలకు టీకాలు వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. నాంచారయ్య మాట్లాడుతూ బాలికల ఆరోగ్యంపై తల్లిదండ్రులు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీదేవి, వి. మనన్య, ఆశా వర్కర్ పి. కుమారి సేవలందించారు. ప్రధానోపాధ్యాయుడు డి. నాంచారయ్య, సీనియర్ ఉపాధ్యాయుడు జి. శ్రీనివాస్, 8, 9 తరగతుల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో విజయం లక్ష్యంగా చదవాలి

**ప్రణాళికాబద్ధంగా చదివితేనే మంచి ఫలితాలు**

**అభ్యర్థులకు కలెక్టర్ రాహుల్‌శర్మ సూచన**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు నిర్దిష్ట లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదువుతూ ముందుకు సాగాలని కలెక్టర్ రాహుల్‌శర్మ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. పుస్తకాలు, పాఠకులకు అందుతున్న సౌకర్యాలు, డిజిటల్ లైబ్రరీ, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచడంతోపాటు కంప్యూటర్లు, ఆర్‌వో వాటర్ సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రంథాలయాలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో నిరంతర సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అనంతరం గ్రంథాలయ ప్రాంగణంలో మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, గ్రంథాలయ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సరళ మైసమ్మ దేవాలయాన్ని ఎండోమెంట్ శాఖలో చేర్చాలని ఆర్డీఓకు వినతిపత్రం

*** చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి:**



చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలోని పురాతన సరళ మైసమ్మ దేవాలయాన్ని తెలంగాణ దేవాదాయ (ఎండోమెంట్) శాఖ పరిధిలో చేర్చి చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన సరళ మైసమ్మ దేవాలయానికి ఎండోమెంట్ హోదా కల్పించడం ద్వారా ఆలయ ఆస్తుల రక్షణ, పారదర్శక నిర్వహణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఈ వినతిపై సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నియోజకవర్గం కోశాధికారి మాధ రమేష్, మల్కాపూర్ సెక్టార్ ప్రెసిడెంట్ గుడ్డేటి దశరథ, నర్సింహా, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేస్తే పత్రాలు చెక్ చేసుకోండి

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : సెకండ్‌హ్యాండ్ వాహనం కొనుగోలు చేస్తున్నారా అయితే జర జాగ్రత్త వాహనం కొనుగోలు చేసే ముందు దానికి సంబంధించిన అన్ని పత్రాలు, ట్యాక్స్ చెల్లింపులు, ఫైనాన్స్ వివరాలు, ఇన్సూరెన్స్, కేసులు తదితర అంశాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని మహబూబాబాద్ జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్ వాహనదారులకు సూచించారు. ప్రస్తుతం ట్యాక్స్ పెండింగ్‌లో ఉన్న వాహనాల యజమానులకు రవాణా శాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తున్న నేపథ్యంలో, సెకండ్‌హ్యాండ్ వాహనాలు



కొనుగోలు చేసిన పలువురు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనం కొనుగోలు చేసే సమయంలో అన్ని పత్రాలు చెల్లుబాటులో ఉన్నాయని విక్రయదారులు చెప్పారని, ప్రస్తుతం ట్యాక్స్ చెల్లించాలని అధికారులు కోరుతున్నారని కొందరు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెకండ్‌హ్యాండ్ వాహనం కొనుగోలు చేసే ముందు సంబంధిత ఆర్టీవో కార్యాలయంలో వాహనానికి ట్యాక్స్ చెల్లించారా లేదా, పత్రాలు చెల్లుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాలను ముందుగానే నిర్ధారించుకోవాలని జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్ సూచించారు. అలాగే వాహనంపై ఫైనాన్స్ ఉందా? ఫైనాన్స్ పూర్తిగా చెల్లించారా? అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు, వాహనం గతంలో ఏదైనా ప్రమాదానికి గురైందా? రవాణా శాఖ అధికారులు ఏమైనా కేసులు నమోదు చేశారా? కేసులు పెండింగ్‌లో ఉన్నాయా? అనే వివరాలను కూడా పరిశీలించుకోవాలని తెలిపారు. వాహనానికి ఇన్సూరెన్స్, ఆర్ సి పర్మిట్, ఎఫ్ సి తదితర పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు.

# శ్రమ దోపిడీ పై ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: చెమటలు చిందిస్తూ రెక్కలు ముక్కలు చేసుకొని ఉత్పత్తులు చేస్తున్న కార్మిక వర్గపు శ్రమదోపిడిపై ఐక్య ఉద్యమాలు తీవ్రతరం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. టియుసిఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అండర్ బ్రిడ్జి నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రన్న మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం పునరేకీకరణతో సమరశీలంగా ఉద్యమిస్తుందన్నారు.ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే విముక్తిని సాధిస్తామని కార్మిక వర్గం గుర్తించాలన్నారు. భారతదేశంలో 45 కోట్ల మంది ఉన్న కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారుల దోపిడి కోసం బలి పశువులుగా మార్చటానికి లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని అన్నారు.టీయుసిఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి ఈ ధర్నాకు అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పరిపాలన అంటున్న ముఖ్యమంత్రి 73 కనీస వేతనాల జీవోలను రద్దుచేసి 6 జీవో పేరుతో కార్మికులకు తీరని ద్రోహం చేపట్టారని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముందంపల్లి వీరన్న మాట్లాడుతూ కార్మికులు, వ్యవసాయ కూలీలు,రైతులు శ్రమజీవుల ఐక్యతే మహాబలం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికంటీ వెంకన్న,భోయిని ఉప్పలయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య,టి యు సి ఐ జిల్లా నాయకులు పూనెం రవి,మురళి, కుమార్, పుల్లయ్య,వెంకన్న,వెంకన్న, కొమరయ్య శ్రీ రాములు,ఉప్పలయ్య,నెల్లుట్ల వెంకన్న ఇరుగు అనిల్,బాబు, లక్మి,వెంకటమ్మ ఎలంద్ర,రమ, వీరమ్మ జిల్లా కార్యదర్శి బోట్ల గౌతమ్ దేవాన్ష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీ పై ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: చెమటలు చిందిస్తూ రెక్కలు ముక్కలు చేసుకొని ఉత్పత్తులు చేస్తున్న కార్మిక వర్గపు శ్రమదోపిడిపై ఐక్య ఉద్యమాలు తీవ్రతరం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. టియుసిఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అండర్ బ్రిడ్జి నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రన్న మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం పునరేకీకరణతో సమరశీలంగా ఉద్యమిస్తుందన్నారు.ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే విముక్తిని సాధిస్తామని కార్మిక వర్గం గుర్తించాలన్నారు. భారతదేశంలో 45 కోట్ల మంది ఉన్న కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారుల దోపిడి కోసం బలి పశువులుగా మార్చటానికి లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని అన్నారు.టీయుసిఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి ఈ ధర్నాకు అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పరిపాలన అంటున్న ముఖ్యమంత్రి 73 కనీస వేతనాల జీవోలను రద్దుచేసి 6 జీవో పేరుతో కార్మికులకు తీరని ద్రోహం చేపట్టారని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముందంపల్లి వీరన్న మాట్లాడుతూ కార్మికులు, వ్యవసాయ కూలీలు,రైతులు శ్రమజీవుల ఐక్యతే మహాబలం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికంటీ వెంకన్న,భోయిని ఉప్పలయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య,టి యు సి ఐ జిల్లా నాయకులు పూనెం రవి,మురళి, కుమార్, పుల్లయ్య,వెంకన్న,వెంకన్న, కొమరయ్య శ్రీ రాములు,ఉప్పలయ్య,నెల్లుట్ల వెంకన్న ఇరుగు అనిల్,బాబు, లక్మి,వెంకటమ్మ ఎలంద్ర,రమ, వీరమ్మ జిల్లా కార్యదర్శి బోట్ల గౌతమ్ దేవాన్ష్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సమాచారం లేకుండానే కూల్చివేతలా

* **మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ చేయాలి..**
* **నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుడు అయిలేని మల్లికార్జునరెడ్డి**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : రోడ్డు విస్తరణ పేరుతో ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఇళ్ల ప్రహరీ గోడలను కూల్చివేయడం సరికాదని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు అయిలేని మల్లికార్జునరెడ్డి అన్నారు. ఎల్లమ్మబజార్ రోడ్డులో బోడ ఎల్లారెడ్డి ఇంటి ప్రహరీ గోడను మున్సిపల్ అధికారులు బుధవారం సాయంత్రం కూల్చివేశారని ఆరోపించారు. గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడారు.మల్లెచెట్టు చౌరస్తా నుంచి ఎల్లమ్మ చెరువు వరకు 70 అడుగుల మేర రోడ్డు విస్తరణకు మున్సిపల్ పాలకవర్గం నిర్ణయించిందన్నారు. అయితే 60 అడుగులకే పరిమితం చేయాలని స్థానికులు కోరుతున్నారని తెలిపారు. రోడ్డు విస్తరణకు సంబంధించి అధికారులు మార్కింగ్ చేసిన మేరకు పలువురు బాధితులు స్వచ్ఛందంగా నిర్మాణాలను తొలగించుకుంటున్నారని చెప్పారు. అయినప్పటికీ ఇంటి యజమానులకు కనీస సమాచారం ఇవ్వకుండా గోడలను కూల్చివేయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.పట్టణంలోని అక్రమ లేఅవుట్లపై అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలు తీసుకుంటున్న మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాలకవర్గానికి అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి మాటూరి రాజశేఖర్‌గౌడ్ బత్తుల కొమురయ్య, ఇంటి యజమాని బోడ ఎల్లారెడ్డితో పాటు కాలనీవాసులు తదితరులు న్నారు.

# బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలి

* **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: గురువారం మినీ మీటింగ్ హల్ లో జిల్లా కలెక్టర్ మరియు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించడంతో పాటు పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో 2026 జూన్‌తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి జిల్లాలో బ్యాంకింగ్ రంగం సాధించిన ప్రగతి, వార్షిక రుణ ప్రణాళిక అమలు, ప్రాధాన్యతా రంగాలకు రుణాల పంపిణీ, వ్యవసాయం, MSME రంగాలు, ప్రభుత్వ పథకాల అమలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు, సామాజిక భద్రతా పథకాల కవరేజీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి. వీరన్న జిల్లాలోని బ్యాంకింగ్ ప్రగతిని వివరించారు. జూన్ 2026 నాటికి జిల్లాలో 23 బ్యాంకులకు చెందిన 121 శాఖలు పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం బ్యాంకింగ్ వ్యాపారం ₹15,416.55 కోట్లకు చేరిందని, ఇందులో ₹5,108.11 కోట్ల డిపాజిట్లు, ₹10,308.44 కోట్ల రుణాలు ఉన్నాయని వివరించారు. మార్చి 2026తో పోలిస్తే మొత్తం బ్యాంకింగ్ వ్యాపారంలో ₹893.48 కోట్ల వృద్ధి నమోదైందని తెలిపారు. జూన్ 2026 నాటికి ప్రాధాన్యతా రంగ రుణాలు ₹6,645.80 కోట్లు కాగా, ఇవి మొత్తం రుణాల్లో 64.46 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో వ్యవసాయ రంగానికి ₹1,170.02 కోట్లు, MSME రంగానికి ₹363.01 కోట్లు, మొత్తంగా ప్రాధాన్యతా రంగానికి ₹1,556.00 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద 3,218 మంది లబ్ధిదారులకు ₹77.39 కోట్ల రుణాలు వివిధ బ్యాంకుల ద్వారా మంజూరు చేసినట్లు వెల్లడించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూమ ఎస్ఈఆర్పీ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు ₹164.09 కోట్లు, ఎంఈపీఎంఎ ద్వారా ₹37.57 కోట్లు రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎస్హెచ్జీ రుణాల ఎన్పీఎ శాతం 31.03.2026 నాటికి 1.64 శాతం ఉండగా, 11.08.2026 నాటికి 1.86 శాతానికి పెరిగిందని వివరించారు. అధిక ఎన్పీఎ ఉన్న మండలాలను గుర్తించి బ్యాంకులు, సంబంధిత ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ప్రత్యేక రికవరీ చర్యలు చేపట్టాలని సూచించారు.అదనపు కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ పీఎంఈజీపీ, పీఎంవిశ్వకర్మ, పీఎం ఎస్విఎనిధి తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల లక్ష్యాలను బ్యాంకులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హత కలిగిన కేసులను మంజూరు చేయాలని, మంజూరైన రుణాలను సకాలంలో పంపిణీ చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో బ్యాంకులు, సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ సమావేశంలోస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యామ్ సుందర్, ట వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ ఏ. భాస్కర్ రావు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వలిగొండ మండలంలోని ఆరూర్ వేములకొండ గ్రామాలలో అదనపు కలెక్టర్ భాస్కరరావు పర్యటించి ప్రభుత్వ ఆసుపత్రులు అంగన్వాడి కేంద్రా లను పరిశీలించారు అదేవిధంగా పారిశుధ్యం మొక్కల పెంపకం వర్షపు నీటి సంరక్షణ చేయూత పింఛన్లకు సంబంధించి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా వేములకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రి హాజరు రిజిస్టర్లను పరిశీలించి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా, అవసరమైన మందులు తగినంతగా ఉన్నాయా, ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలు,నమోదవుతున్న కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు అవసరమైన మందులు ముందుగానే సమృద్ధిగా అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో ఫారం పాండ్ల కోసం స్థలాల గుర్తింపు, వాటి నిర్మాణ పురోగతి, వర్షపు నీటి నిల్వ కోసం సోక్ పిట్స్, మ్యాజిక్ సోక్ పిట్స్ నిర్మాణంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో అందుబాటులోకి వచ్చే వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి అర్రూర్ గ్రామంలో పర్యటించిన భాస్కర్ రావు, గ్రామ పంచాయతీకి సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించి పారిశుధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, వర్షపు నీటి నిల్వ కోసం అనువైన ప్రదేశాల గుర్తింపు, వాటి నిర్మాణానికి సంబంధించిన పురోగతిని సమీక్షించారు. అనంతరం అర్రూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. గర్భిణులు, శిశువుల హాజరు, కేంద్రంలో అందుబాటులో ఉన్న స్టాక్, నిల్వ సామగ్రి నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ చిన్నారులతో స్వయంగా మాట్లాడి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, రుచి , ఆహారం సక్రమంగా అందుతున్న తీరుపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి అర్రూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండే సమయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆన్‌లైన్ చెయూత పింఛన్ దరఖాస్తుల నమోదుపై కూడా సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి చెయూత పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న ఒంటరి మహిళల వివరాలను పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి మండల పంచాయతీ అధికారి ప్రేమలత గారు, ఏపీఓ పరశురాములు సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు డి. రమేష్ (అర్రూర్), ఆర్. క్రాంతి (వేములకొండ), వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, వేములకొండ గ్రామ సర్పంచ్ ఏ. వెంకటేశం , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

* **హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన దండి లక్ష్మి,**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ పట్టణంలోని 14వ వార్డులో పురపాలక సంఘం చైర్‌పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 'సఫాయి అప్నా భీమారీ భగావో' కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ టీ.మల్లికార్జున్, కౌన్సిలర్లు ఇంటింటికీ తిరిగి ప్రజలకు పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంతో పాటు ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పాత టైర్లు కుండలు, డ్రమ్ములు తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా చూసుకోవాలన్నారు. చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బూరుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు,సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేని రమేష్, బొల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్ ప్రసాద్ గాదెపాక రవీందర్, బత్తుల స్వరూప, కోఆప్షన్ సభ్యులు సరోజన, గ్లోరినా ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవికుమార్, జవాన్ సారయ్య, ప్రభాకర్, శ్రీకాంత్ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: అసాంఘీక కార్యకలాపాలను రూపుమాపే ప్రణాళిక తో పోలీస్ వ్యవస్థ ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం బోథ్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ముందుగా పోలీసు సిబ్బంది అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ, అనంతరం సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. పరేడ్ యొక్క ఆవశ్యకతను వివరించి ప్రతి వారం తప్పనిసరిగా పరేడ్ నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందికి కేటాయించిన కిట్ సామగ్రిని పరిశీలించి, విధుల సమయంలో చక్కటి యూనిఫాం ధరించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. స్టేషన్‌లో నమోదైన రికార్డులు, కేసు ఫైళ్లు, ఇతర రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, వర్టికల్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సీసీటీఎన్ఎస్‌లో ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆదేశించారు. ప్రతి బందోబస్తు నందు లాటిని తప్పకుండా వినియోగించాలని సూచించారు. నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలని పోలీస్ స్టేషన్లో నందు నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.ప్రజల్లో పోలీసులపై విశ్వాసం, కీర్తి ప్రతిష్ఠలు పెరిగేలా విధులు నిర్వహించాలని, డయల్ 100 సిబ్బంది ప్రతిరోజూ రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లను తనిఖీ చేస్తూ వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్ఐ వి పురుషోత్తం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం...



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఆరోగ్య పాఠశాల 3.0 కార్యక్రమంలో భాగంగా బోథ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయుష్ యోగా శిక్షకురాలు మునిగెల యోగిత ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలు, ముద్రలను వేయించారు.ఈ సందర్భంగా యోగిత మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో యోగాకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్యార్థులు టెలివిజన్, చరవాణికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వాటికి కొంత దూరంగా ఉండి ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ రాథోడ్ వలిత అధ్యాపక బృందం, పిటి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైద్యునిగా సుగుణారావు




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెంకు చెందిన ప్రముఖ ఆల్టర్నేటివ్ థెరపిస్ట్ జి.సుగుణారావు ప్రకృతి వైద్యునిగా సర్టిఫికెట్ అందుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఎన్.డి.డి.వై. వైద్య విద్యను అభ్యసించిన ఆయనకు గుంటూరు పట్టాభిపురంలోని టెంపుల్ ఆఫ్ హెల్త్ ఇన్స్టిట్యూట్ లో సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె. హుస్సేన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. గాంధీ స్మారక్ ప్రకృతి చికిత్స సమితి ఆధ్వర్యంలోని గాంధీ నేషనల్ అకాడమీ ఆఫ్ నేచురోపతి (న్యూఢిల్లీ) నుంచి ఈ సర్టిఫికెట్‌ను సుగుణారావు అందుకున్నారు. ఆయనతో పాటు కొత్తగూడెంకు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ తూమాట్ల వెంకన్నలు కూడా సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా సుగుణారావును పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, పారంపర్య వైద్య మహాసంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంచి శ్రీనివాస్, ప్రధానమంత్రి మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, ప్రముఖ సింగర్ వెంకటముత్యం, ప్రకృతి ఆశ్రమం సభ్యులు కె.హెచ్.ప్రసాద్, మహమ్మద్ ముస్తఫా, మొక్కల ప్రేమికులు నైనిక రజువా, ఆఫాన్ జైది, శంకర్, దయానంద సాగర్, దశరథ్, శోభారాణి, ఝాన్సీ తదితరులు అభినందించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువతపై నమ్మకంతో ఓటు హక్కు వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి ప్రజాస్వామ్యంలో యువతకు భాగస్వామ్యం కల్పించారని తెలిపారు.

# విద్యావ్యతిరేక శక్తి స్కీమ్ ను రద్దు చేయాలి

* **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగకృష్ణ**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : రాష్ట్రంలో ఉన్న పాలిటెక్నిక్ విద్యను తుంగలో తొక్కడానికే రాష్ట్ర ప్రభుత్వం జి ఓ నెంబర్ 97 , శక్తి స్కీమ్ తీసుకొని వచ్చిందని ఈ స్కీమ్ తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో బంద్ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మంద నాగక్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ విద్యార్థులను మోసం చేస్తుందని, సాంకేతిక విద్యను చూసే ఎస్ బి టెట్ లోని కొనసాగించాలని, లాటరల్ ఎంట్రీ విధానాన్ని ఉంచాలని , జీవో నెంబర్ 97 రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు భాను చరణ్ , భూపతి , సాయి కిరణ్ , సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలకు క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రత్యేక గుర్తింపు

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : చేనేత వస్త్రాలకు క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో ట్రేడ్ పోచంపల్లి క్యూ ఆర్ కోడ్ పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోచంపల్లి చేనేత వస్త్రాలకు దేశ, విదేశాల్లో మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు మార్కెటింగ్ అవకాశాలను పెంచేందుకు క్యూ ఆర్ కోడ్ విధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా అసలైన చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, మార్కెట్‌లో నకిలీ వస్త్రాలను అరికట్టేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సంబంధిత చేనేత వస్త్రం తయారీ విధానం, దాని ప్రత్యేకతలు, వస్త్రాన్ని తయారు చేయడానికి పట్టిన సమయం, అలాగే ఆ వస్త్రాన్ని నేసిన చేనేత కార్మికుడికి సంబంధించిన వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోచంపల్లి చేనేత కళాకారుల నైపుణ్యం, సంప్రదాయ డిజైన్లు, ప్రత్యేకమైన నేసే విధానానికి ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రచారం కల్పించేందుకు ఈ విధానం దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు. చేనేత సహకార సంఘాలు, నేత కార్మికులు క్యూ ఆర్ కోడ్ విధానాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని చేనేత రంగ అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఏ . శ్రీనివాస రావు , చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికకు జంగిలిగొండ ఎంపిక

*** హైదరాబాద్‌లో శిక్షణకు సర్పంచ్ గుండెల రేణుకకు ఆహ్వానం**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) అమలులో భాగంగా మహబూబాబాద్ మండలంలోని, జంగిలిగొండ గ్రామ పంచాయతీ జిల్లా నుంచి పైలట్ గ్రామ పంచాయతీగా ఎంపికైంది.ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ (టీజీఐఆర్డీ)లో శుక్రవారం నిర్వహించే శిక్షణ తరగతులకు జంగిలిగొండ గ్రామ సర్పంచ్ గుండెల రేణుకకు ఆహ్వానం అందింది.ఈ సందర్భంగా జంగిలిగొండ గ్రామ సర్పంచ్ గుండెల రేణుక మాట్లాడుతూ, గ్రామ పంచాయతీని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు జీపీడీపీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జంగిలిగొండ గ్రామానికి 2026-27 సంవత్సరానికి సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తున్నాం. గ్రామంలోని ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధి, సంక్షేమం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తాం. ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శక పాలనతో జంగిలిగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నిలిపేందుకు కృషి చేస్తాం.జిల్లా నుంచి పైలట్ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం సంతోషంగా ఉంది" అని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళి నాయక్, కలెక్టర్ స్నేహ శబరీష్ ,డీపీవో రేవంత్,డీఆర్డీవో మధుసూదన రాజు, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కిషన్ నాయక్ ఎన్నిక



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ సంబంధించిన కేసులపైన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అభివృద్ధి మీద దళిత, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల మీద జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరైనారు.ఈ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది.ఇందులో భాగంగా నూతనంగా ఎన్నుకున్న గుగులోత్ కిషన్ నాయక్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.జిల్లాలో ఎస్సీ, ఎస్టీల మీద దాడుల దౌర్జన్యాల,అత్యాచారాల మీద రాజ్యాంగపరమైన ఎస్సీ, ఎస్టీల చట్టాలు అమలు జరిపేలా కిషన్ నాయక్ కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర చైర్మన్, కమిషనర్,జిల్లా అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్,అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి దేశి రామ్ నాయక్ వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొనడం జరిగింది.కిషన్ నాయక్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా తిరిగి ఎన్నిక కావడం వారికి దళిత గిరిజన ప్రజా సంఘాలు అధికారులు అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్, జిల్లా ఎస్పీ శబరీష్,జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నుకోబడ్డ సీనియర్ సామాజిక ఉద్యమకారుడు గుగులోతు కిషన్ నాయక్ నీ ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది.నా ఎంపికకు సహకరించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# సాగర్‌ఎడమ కాలువకు త్రాగునీరు వెంటనే విడుదల చేయాలి

*** బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్**

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో ఈరోజు మండల తహసీల్దార్ స్రవంతి కి సాగర్ ఎడమ కాలువ కింద త్రాగునీరు వెంటనే విడుదల చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ గార కుంట తండా గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సాగర్ ఎడమ కాలువ కింద ఈ ప్రాంత గ్రామాలలో తాగునీటి కొరకు నీటిని విడుదల చేసి చెరువులు నింపాలనిపశువుల కొరకు తాగునీటిని వెంటనే విడుదల చేయాలని గారకుంట తండ గ్రామ రైతులుతో కలిసి వినతి పత్రం ఇచ్చారు.

# ఉత్సవ విగ్రహాల్లా ప్రతిపక్ష ఎంపి, ఎమ్మెల్యేలుకాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

*** మాజీ ఎంపీ సోయం బాపూరావు**



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తున్నానని మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోయం బాపూరావు అన్నారు. బోథ్ మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆదివాసి సంప్రదాయం ప్రకారం మంగళ హారతులతో, డోలు వాయిద్యాలతో గ్రామాల్లోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నక్కలవాడ గ్రామానికి హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేయాలని అధికంగా వర్షం వస్తే వాగు ఉప్పొంగి ప్రవహించడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, ఇబ్బంది పడుతున్నామనే విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కొత్తపల్లి, రేండ్లపల్లి రహదారి సమస్య పరిష్కరించాలని కోరారు. , పట్నాపూర్ గ్రామంలో తాగునీటి అవసరాల కోసం బోర్లు మంజూరు చేయాలని కోరారు. , కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పరిగణలోకి తీసుకొని ప్రజా పాలన అప్లికేషన్లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ రైతులకు అటవీ హక్కు పత్రాలు అందకుండా ఇబ్బంది పెడుతుందని, అటవీశాఖ అధికారులు ఆదివాసి రైతులను ఇబ్బంది పెట్టొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,బోథ్ మండల అధ్యక్షులు మెరుగు భోజన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్,సోనాల మండల అధ్యక్షులు గాజుల పోతన్న, జిల్లా కార్యదర్శి లోలపు పోశెట్టి, నక్కలవాడ సర్పంచ్ అడప నవీన్ కుమార్, అందర్ సర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, పట్నాపూర్ సర్పంచ్ సుగుణ శంకర్, మాజీ వైస్ ఎంపీపీ లింభాజీ, ఇట్టేడి రాజు రెడ్డి, మహమ్మద్, జలపతి, గంగాధర్, మడవి లక్ష్మణ్, అనిల్, దేవిదాస్ చౌహాన్, సాయి, చౌహాన్ వినోద్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు గుడాల అనిష్, కసిరె పోతన్న, దయాకర్, శ్రీనివాస్, ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల అంజయ్య, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా నాయకులు తలంపుల రమేష్, అన్ని గ్రామాల పటేళ్లు, మహాజన్, దేవరీ, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ హత్యకు నిరసనగా కూసుమంచిలో ర్యాలీ

*** ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల భారీ నిరసన**

*** నేడు ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు టీఆర్ఎస్ఎంఏ**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: నల్గొండలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతురాలు రూపారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ హత్యను తీవ్రంగా ఖండించారు. విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిపై జరిగిన దారుణ ఘటన సభ్య సమాజాన్ని కలచివేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

*** విద్యా రంగంపై దాడిని ఖండించాలి**

కూసుమంచి గ్లోబల్ రెయిన్బో విద్యాసంస్థల అధినేత మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్, నాయకన్ గూడెం,చందన విద్యాసంస్థల కరస్పాండెంట్ నాగార్జున, కూసుమంచి విజన్ స్కూల్ కరస్పాండెంట్ అజారుద్దీన్ మాట్లాడుతూ..ఒక ఉపాధ్యాయుడు తన సొంత బిడ్డల భవిష్యత్తు కోసం మాత్రమే కాకుండా తరగతి గదిలోని 40 మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తాడని అన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతో బాధ్యతతో పనిచేస్తారని, అలాంటి ఉపాధ్యాయుల భద్రతకు సమాజం, ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

*** ఆగస్టు 21న విద్యాసంస్థల బంద్..**

పిలుపులో భాగంగా ఆగస్టు 21న ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హత్యకు నిరసనగా విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ కొక్కిరేణి సీతారాములు. విద్యా వికాస్ కరస్పాండెంట్ సోనీ శేఖర్ కూసుమంచి జేవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి గ్లోబల్ రెయిన్బో స్కూల్ ఇన్చార్జిస్ జాహ్నవి పాపారావు గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్. పాలేరు వివేకానంద విద్యనికేతన్ కరస్పాండెంట్ జగన్.వివిధ స్కూల్ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో నేటి పాఠశాల బంద్‌కు సహకరించండి

ప్రజాస్ఫూర్తి: నల్గొండ జిల్లాలో ని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ సోదరి రూపారెడ్డి హత్యను ట్రస్మా ఖండిస్తున్నది. ఇందుకు నిరసనగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల బంద్ పాటిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి లు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాఠశాలలను మూసివేసి మద్దతు తెలపాలని కోరారు. ఇలాంటి అమానవీయ సంఘటనలు భవిష్యత్తులో జరగకూడదని ఆశించాలన్నారు. సభ్య సమాజం సిగ్గు పడే ఇలాంటి సంఘటనలు జరుగకుండా అందరూ సమిష్టి బాధ్యత స్వీకరించవలసిందేనాన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లలు మాదక ద్రవ్యాలకు లోను కాకుండా, ఇతర విషయాల్లో ప్రవర్తనా బాధ్యత పాఠశాలపై నెట్టి వేయకుండా తామే బాధ్యత వహించాలి వారు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో అవగాహన కల్గించగల్గుతాం కానీ తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ నేటి సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడమే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లిదండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు కోకలోలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాలు పేరుతో ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లలకు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# 18 యేళ్లకు ఓటు హక్కు కల్పించిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

*** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**





జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీకి దక్కుతుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గిరి నగర్ డివిజన్‌కు చెందిన కట్టే శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఐడీపీఎల్ చౌరస్తా వద్ద నిర్వహించిన సద్భావన ర్యాలీలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు రెండు వేల పైచిలుకు మంది విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన సద్భావన ర్యాలీలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా టెలికమ్యూనికేషన్, కంప్యూటర్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాలకు ప్రాధాన్యతనిస్తూ భారతదేశాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, వారు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బహుమతులను అందజేసి అభినందించారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీకాంత్ యాదవ్ ను శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జై రామ్, రాములు, సత్యనారాయణ, మహేష్ గౌడ్, శివప్రసాద్ యాదవ్, రవికుమార్ గుప్తా ,ఉప్పల్ రావు, నరేందర్ గుప్తా, తిరుపతిరెడ్డి, శ్రీనివాసచారి ప్రైవేట్ పాఠశాలల యజమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఐటీడీఏ వెంటనే ఏర్పాటు చేయాలి



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: ఖమ్మం జిల్లాలో గిరిజనుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయడం కోసం నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కూసుమంచి మండల కేంద్రంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో పాటు ఖమ్మం జిల్లాలోని గిరిజన తండాలు, గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందితేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటు చేస్తే గిరిజన ప్రాంతాల్లోని సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి నిధులు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 7న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు భూక్యా వీరభద్రం తెలిపారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలు సెప్టెంబర్ 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో జరుగుతాయని భూక్యా వీరభద్రం తెలిపారు. గిరిజనుల హక్కులు, విద్య, వైద్యం, భూమి, ఉపాధి, ఉద్యోగాలు, అభివృద్ధి తదితర సమస్యలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోటకూరి రాజు, తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి మూడ్ గన్యా నాయక్, జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాస్, గుగులోత్ నాగేశ్వరరావు, గుగులోత్ గబురు నాయక్, లావుడ్యా రామానాయక్, తేజావత్ రాజు నాయక్, బానోత్ వెంకన్న, తేజావత్ కృష్ణ, వీరు, సింహాద్రి, నరేష్, నరేష్, వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

*** మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: దివంగత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం అని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, రాజీవ్ చౌక్ నందు మాజీ ప్రధాని, భారతరత్న దివంగత నేత రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకట రెడ్డి, స్థానిక నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, యువతకు ప్రాధాన్యత, సాంకేతిక రంగంలో ఆయన చేసిన విశేష కృషిని భారతావని ఎన్నటికీ మర్చిపోతున్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వివిధ గ్రామాల సర్పంచులు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

*** మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా : ప్రజారోగ్యం, విద్యారంగాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పట్టణ పేదలకు నాణ్యమైన ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ నగర్‌లో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. హెల్త్ సెంటర్ కావాల్సిన వైద్యాధికారులు, సిబ్బంది నియామకానికి చర్యలు చేపడతామన్నారు.

# మద్యం తాగితే శరీరంలో ఏం జరుగుతుంది ?

మద్యం తాగడాన్ని ఒక సరదాగా ప్రారంభించి, దానిని ఒక అలవాటుగా మార్చుకుంటూ ఉంటారు. అయితే మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం అని డాక్టర్లు పదే పదే చెబుతున్నారు. మద్యం సేవించడం వల్ల అనేక తీవ్రమైన నష్టాలు మన ఆరోగ్య విషయంలో వస్తాయని హెచ్చరిస్తున్నారు. మరి అవేమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం.



మద్యపానం కారణంగా ఎముకల బలహీనత .. సెక్స్ సామర్థ్యం తగ్గుదల అధికంగా మద్యాన్ని తీసుకోవడం వల్ల ఎముకల బలహీనత వస్తుంది. క్యాల్షియం మరియు విటమిన్ డి శరీరంలో సరిగా పనిచేయకుండా పోతాయి. కీళ్లలో నొప్పి, కాళ్లలో నొప్పి వంటి సమస్యలు పెరుగుతాయి.అధికంగా మద్యం తీసుకోవడం వల్ల సెక్స్ సామర్థ్యం తగ్గుతుంది. వీర్యకణాల నాణ్యత పడిపోతుంది. ఫలితంగా సంతానలేమి సమస్య కలుగుతుంది. మద్యపానంతో తీవ్ర నష్టాలు.. జాగ్రత్త కాబట్టి ఇన్ని అనర్థాలకు కారణం అయ్యే మద్యాన్ని అధికంగా సేవించడం మానుకోవాలి. పూర్తిగా మానేసిన ఎలాంటి ఇబ్బంది ఉండదు. తరచూ మద్యం సేవించే వాళ్ళు ఈ విషయాలు తెలుసుకుని, ఈ ప్రమాదాలను అర్థం చేసుకొని తదనుగుణంగా మద్యం సేవించడాన్ని కంట్రోల్ చేసుకోవాలి.



మద్యం సేవించటం వ్యసనం అయితే ప్రాణాలకే ప్రమాదం . చాలామంది సంతోషకర సమయమైనా, విచారకర సమయమైనా మద్యం సేవించడానికి ఇష్టపడతారు. మొదట సరదా.. తర్వాత అలవాటుగా.. ఆపై వ్యసనంగా మారుతుంది. అలా మద్యం సేవించడం వ్యసనంగా మారితే అది ప్రాణాల మీదకు తెస్తుంది. అతిగా మద్యం సేవించే అలవాటు ఉంటే త్వరితగతిన దానిని మానుకోవలసిన అవసరం ఉంది. ఎదం టే ఆరోగ్యపరంగా, ఆర్థికంగా ఎంతో నష్టపోక తప్పదు.

మద్యం సేవించటం వ్యసనం అయితే ప్రాణాలకే ప్రమాదం . చాలామంది సంతోషకర సమయమైనా, విచారకర సమయమైనా మద్యం సేవించడానికి ఇష్టపడతారు. మొదట సరదా.. తర్వాత అలవాటుగా.. ఆపై వ్యసనంగా మారుతుంది. అలా మద్యం సేవించడం వ్యసనంగా మారితే అది ప్రాణాల మీదకు తెస్తుంది. అతిగా మద్యం సేవించే అలవాటు ఉంటే త్వరితగతిన దానిని మానుకోవలసిన అవసరం ఉంది. ఎదం టే ఆరోగ్యపరంగా, ఆర్థికంగా ఎంతో నష్టపోక తప్పదు.

### మద్యపానం కారణంగా లివర్, ప్యాంక్రియాస్ కు ప్రమాదం

తరచూ మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం తీవ్రంగా దెబ్బతింటుంది. ఎక్కువ ఆల్కహాల్ తాగడం వల్ల లివర్ ఫెయిల్యూర్ అవుతుంది. కాలేయం వాపు సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. ప్యాంక్రియాస్ అనేది ఇన్సులిన్ మరియు ఇతర రసాయనాలు ఉత్పత్తి అయ్యే శరీరంలోని అవయవం. మద్యపానం వల్ల ఇది ఎఫెక్ట్ అవుతుంది. ఇది ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కు కూడా దారితీస్తుంది. క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బుల ప్రమాదం మద్యం ఎక్కువ సేవించడం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది. మద్యాన్ని తీసుకోవడం వల్ల ప్యాంక్రియాస్ లో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. అటువంటి పరిస్థితిలో రక్తంలో చక్కెరస్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా మధుమేహం సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. నేషనల్ హార్ట్ అసోసియేషన్ చెప్పిన వివరాల ప్రకారం ఆల్కహాల్ గుండె ఆరోగ్యానికి హాని చేస్తుంది. ఆల్కహాల్ ఎక్కువ సేవించే వారిలో రక్తంలో కొవ్వు స్థాయిలు పెరిగి, హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది.

### హ్యాంగోవర్ ఎందుకు ఏర్పడుతుంది?

ఈ విషయంపై ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలను పరిశీలించినప్పుడు హ్యాంగోవర్ లక్షణాలకు వివిధ కారణాలు కనిపించాయి. వీటిలో మొదటిది నిర్జలీకరణం అంటే డీ హైడ్రేషన్.శరీరంలో సహజంగా ఏర్పడే రసాయన పదార్థాల సాంద్రత (కాన్సంట్రేషన్)ను ఆల్కహాల్ తగ్గిస్తుంది. ఎక్కువ మొత్తంలో మద్యం తీసుకోవడం వల్ల ఇది ఏర్పడుతుంది. ఇలా తీసుకోవడం వల్ల రక్తంలో ఇథనాల్, దాని డీకంపోజిషన్ ఉత్పత్తుల సాంద్రత పెరుగుతుంది.అయితే, ఈ హ్యాంగోవర్ ఈ మార్పుల కారణంగానే ఏర్పడిందా అన్న మాత్రం స్పష్టం కాలేదు. దీని మీద ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ అసౌకర్యాన్ని కొందరు పరిశోధకులు వ్యాధి నిరోధకతతో ముడి పెట్టారు. మద్యం తీసుకున్నప్పుడు నొప్పి, మంటకు సంబంధించిన కొన్ని పదార్థాలు విడుదలవుతాయని, దీనివల్ల హ్యాంగోవర్ వంటి అసౌకర్యం ఏర్పడుతుందని భావించారు.

# కార్బన్ డై ఆక్సైడ్‌ను నిర్మూలించవచ్చా?

వృక్షాలు పర్యావరణ సంరక్షణకు సహకరిస్తాయి. కానీ, వాటంతట అవే వాతావరణ పునర్నిర్మాణానికి సహకరించవంటూ చాలా మంది ఈ వాదన పట్ల విమర్శలు చేశారు.గతంలో ఎన్నడూ లేనంతగా వాతావరణంలోకి గ్రీన్‌హౌస్ వాయువులు ముఖ్యంగా కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అవుతుండటం వలన వాతావరణంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగిపోతున్నాయి.దీంతో ఐస్ షీట్లు కరగడం, సముద్ర మట్టాలు పెరగడం, హరికేన్లు సంభవించడం, కరువు పెరగడం జరుగుతోంది. గ్రీన్‌హౌస్ వాయువులని వాతావరణంలోకి విడుదల చేయడం పూర్తిగా ఆపగలగడమే ఒక పరిష్కారం.

ఉదాహరణకి ఫాసిల్ (బొగ్గు, గ్యాస్ తరహా) ఇంధనాల వాడకానికి బదులు సోలార్ శక్తి ద్వారా నడిచే పరికరాలు వాడటం ఒక మార్గం.అడవులని నిర్మూలించడం ద్వారా వాతావరణంలోకి అత్యధిక శాతంలో కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అవుతుంది.2017లో ప్రపంచ వ్యాప్తంగా 41 బిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అయితే అందులో 4 బిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ అడవుల నిర్మూలన కారణంగా చోటు చేసుకుంది. చెట్లు నరకడం ఆపితే ఏటా విడుదల అయ్యే వ్యర్థాలలో 10 శాతం తగ్గించవచ్చుఅయితే ఇప్పటికే చాలా వినాశనం జరిగింది. గాలిలోంచి కార్బన్ డై ఆక్సైడ్‌ని నిర్మూలించడానికి సరైన మార్గాలు కనిపెట్టాల్సి ఉంది.ఇందుకోసం శాస్త్రవేత్తలు చాలా రకాలైన సాంకేతిక మార్గాలని ప్రతిపాదించారు. కానీ, వృక్షాలు కార్బన్ డై ఆక్సైడ్ గ్రహించడంలో ముఖ్యమైన పాత్రని పోషిస్తాయి. అయితే కొత్త మొక్కలు నాటడం కానీ, లేదా కొత్తగా అడవులని అభివృద్ధి చేయడం కానీ చేయాలి. చెట్టు సజీవంగా ఉన్నంతవరకు గాలిలో కార్బన్ డై ఆక్సైడ్‌ని అవి పట్టి ఉంచుతాయి.

ఇందుకోసం ముఖ్యంగా అమెజాన్ లాంటి అడవులని నాశనం చేయడం ఆపాలి.ప్రపంచంలో ఇంకా 0.9 బిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో అడవులని పెంచేందుకు అవకాశం ఉందని 2019లో స్విట్జర్లాండ్‌కి చెందిన థామస్ క్రౌథర్ నిర్వహించిన ఒక అధ్యయనం పేర్కొంది.ఈ అడవులు అభివృద్ధి చెందితే 752 బిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్‌ని గాలిలోంచి తీసుకోగలవని ఈ అధ్యయనం తెలిపింది.అయితే, ఈ అధ్యయనం ఇతర పర్యావరణ శాస్త్రజ్ఞుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. చెట్లు నిల్వ ఉంచగలిగే కార్బన్ డై ఆక్సైడ్ శాతంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.క్రౌథర్ విడుదల చేసిన అధ్యయనంలో చెట్లు నాటడానికి అందుబాటులో ఉన్నట్లు చెప్పిన స్థలంలో ఇప్పటికే చెట్లు ఉన్నాయని విమర్శించారు. వీటిని అక్టోబర్ 2019లో ఒక సైన్స్ పత్రిక ప్రచురించింది.






పర్యవరణ మార్పల నుంచి భూమిని రక్షిండం కోసం మొక్కను పెంచడం అనేది అందరికి తెలిసిన సాదాహారణ విషయం . అయితే ప్రపంచ అడవులను కాపాడటానికి వాటికి మరింత భద్రత కల్పించాలని, నరికిన వృక్షాలని తిరిగి నాటాలని సందేశం ఇస్తూ పర్యావరణ పరిరక్షక ప్రచారకురాలు గ్రెటా థన్‌బర్గ్ ఒక చిత్రాన్ని కూడా నిర్మించారు.ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షక ప్రచారకర్తలు పర్యావరణం కోసం రకరకాల ప్రచారాలను నిర్వహిస్తున్నారు.గత దశాబ్దంలో బ్రిటన్ ప్రభుత్వం కొన్ని కోట్ల మొక్కలు నాటింది. 2016లో భారతదేశంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క రోజులోనే 5 కోట్ల మొక్కలు నాటారు. ఇథియోపియా ఒకే రోజులో 35 కోట్ల మొక్కలు నాటినట్లు ప్రకటించుకుంది.ప్రస్తుతం ఉన్న అడవులని కాపాడుకుంటూ కొత్త వాటిని నాటడం మంచిదే. అయితే, పర్యావరణ పరిరక్షణ కోసం పూర్తిగా మొక్కల మీదే ఆధారపడకూడదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.




### వాతావరణ సమస్యలు ఎదుర్కోవడానికి చెట్లు ఎంతవరకు ఉపయోగపడతాయి?

సహజ రీతుల్లో వాతావరణాన్ని పరిరక్షించాలంటే వెట్‌ల్యాండ్స్ (చిత్తడి నేలలు)ని సంరక్షించడం, ఇతర పరిరక్షక పద్ధతులని అవలంబించడం, పంట పొలాల నుంచి విడుదలయ్యే వ్యర్థాలని తగ్గించడం లాంటివి చెయ్యాలని 2017లో నిర్వహించిన ఒక అధ్యయనం పేర్కొంది. సహజ విధానాలను పాటించడం ద్వారా ప్రతి ఏటా 23.8 బిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్‌ని బంధించి ఉంచుతాయని తెలిపింది. వాతావరణం విషయంలో అనిశ్చితి అయితే ఉంటుంది. వాతావరణం అనుకోని రీతిలో మార్పులకి లోనవుతూ ఉంటుంది.దీంతో చెట్లు పెరిగే తీరులో మార్పులు చోటు చేసుకుంటాయి.



# రసం పొడి.. సింపుల్‌గా ఇలా తయారుచేసుకోండి..

ఎన్ని వెరైటీలతో భోజనం లాగించినా .. చివర్లో రసంతో ఓ నాలుగు ముద్దలు పడితేనే చాలా మందికి భోజనం పరిపూర్ణమవుతుంది. కేవలం రసం కోసం భోజనం చేసే వారూ ఉంటారు. ముఖ్యంగా దక్షణభారతదేశంలో రసం కు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.. అయితే రుచికరంగా రసం తయారు చేయడం అంత ఈజీ కాదు. బాగా తలలు పండిన మన అమ్మొమ్మలు, బామ్మలు మాత్రమే టెస్టీగా రసం తయారు చేస్తారు. ఇక రసం రుచిగా ఉండాలంటే రసం పొడి తయారుచేసుకోవడం ఎంతో ముఖ్యం. అసలు రసం పొడి ఎలా తయారుచేసుకోవాలా ఇప్పుడు చూద్దాం.

| కావాల్సిన పదార్థాలు |
| --- |
| ఎండుమిర్చి - 15 |
| మిరియాలు - పావు కప్ప |
| కందిపప్ప - పావు కప్ప |
| జీలకర్ర- పావు కప్ప |
| ధనియాలు - ఒక కప్పల |
| కరివేపాకులు - ఐదు రెబ్బలు |



### రసం పొడి ఇలా తయారు చేసుకోండి..

ముందుగా స్టవ్ మీద కళాయి పెట్టి ధనియాలు వేసి వేయించాలి. వీటిని చిన్న మంట మీద వేయిస్తే బాగా వేగుతాయి. తర్వాత జీలకర్ర, కందిపప్పు, మిరియాలు, ఎండుమిర్చి కూడా వేసి వేయించాలి. చివరిలో నాలుగు కరివేపాకు రెమ్మలు వేసుకోవాలి. ఇవన్నీ చల్లారాక మిక్సీ జార్లో వేయాలి. ఒక టేబుల్ స్పూన్ పసుపు, అర స్పూన్ ఇంగువ కూడా వేసి అన్ని మెత్తగా పొడిలా చేసుకోవాలి.. దీన్ని గాలి చొరబడని ఒక డబ్బాలో వేసి ఫ్రిజ్లో పెట్టుకోవాలి.. ఆరు నెలల వరకు ఇది తాజాగా ఉంటుంది. దీంతో చారు చేసుకుంటే చాలా తాజాగా, చాలా టేస్టీగా ఉంటుంది.



### పొడిలో ఆరోగ్యప్రయోజనాలు

ఈ చారు పొడిలో ముఖ్యమైన పదార్థాలు ధనియాలు, జీలకర్ర, కందిపప్పు. ఈ మూడింటి వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ధనియాలలో ఉండే ఔషధ గుణాల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అనేక చర్మ సమస్యలను తగ్గించడంలో ధనియాలు ముందుంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. దీనిలో యాంటీ హైపర్ గ్లైసిమిక్ లక్షణాలు ఎక్కువ. కాబట్టి మధుమేహ రోగులు కచ్చితంగా ధనియాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. చారు పొడిలో ఈ ధనియాలు ఎక్కువ శాతం ఉంటాయి కాబట్టి దీంతో ప్రతిరోజు రసం చేసుకుంటే మంచిది. జీలకర్రను కూడా ఇందులో వినియోగించాం, దానివల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. బీపీ, షుగర్ అదుపులో ఉంచుతుంది. కొన్ని రకాల చర్మ సమస్యలు, అలెర్జీలను రాకుండా అడ్డుకుంటుంది. కందిపప్పు తినడం వల్ల ప్రోటీన్లు పుష్కలంగా అందుతాయి. ఈ పప్పుతో ఫైబర్, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. జ్ఞాపకశక్తిని పెంచేందుకు కూడా ఇది ఔషధంలా పనిచేస్తుంది.





## మొదటిసారిగా భర్త ఇంటి పేరుతో

పెళ్లి తర్వాత ఫస్ట్ టైమ్ అత్తింటి పేరును తన పేరు పక్కన జోడిస్తూ రష్మిక పెట్టిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హీరో విజయ్ దేవరకొండతో రష్మిక మందన్న ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏడడుగుల వేసింది. పెళ్లి తర్వాత రష్మిక మందన్న తన పేరును మార్చుకోనున్నట్లు ప్రచారం జరిగింది. పెళ్లైన ఆరు నెలల తర్వాత ఫస్ట్ టైమ్ అత్తింటి పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది రష్మిక మందన్న. మైసా షూటింగ్‌లో గాయపడ్డ రష్మిక ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటోంది. ఈ గ్యాప్‌లో పాత ఫొటోలన్నింటిపై రష్మిక కామెంట్స్ చేస్తూ వచ్చింది. అందులో ఓ ఫొటోకు "పిక్చర్ క్రెడిట్ బై రష్మిక దేవరకొండ" అంటూ నేషనల్ క్రష్ రిప్లై ఇచ్చింది.





## తల్లిగా దీపికా పదుకోణ్

రణ్‌భీర్‌కపూర్, అలియా భట్ జంటగా నటించిన బ్రహ్మాస్త్ర మూవీ సీక్వెల్‌పై ఓ ఇంట్రెస్టింగ్ రూమర్ బాలీవుడ్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సూపర్ హీరో ఫాంటసీ మూవీలో బాలీవుడ్ అగ్ర హీరోయిన్ దీపికా పదుకోణ్ రణ్ భీర్ తల్లిగా కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఇందులో దేవ్, శివ అనే తండ్రీకొడుకులుగా రణ్‌భీర్ కనిపించబోతున్నారు. శివ తల్లిగా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌లో దీపికా పదుకోణ్ పాత్ర కనిపిస్తుందని సమాచారం. దేవ్ పాత్రకు జోడీగా దీపికా పదుకోణ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని అంటు న్నారు. ఇటీవలే ఈ పాత్రతో దీపికా పదుకోణ్‌ను డైరెక్టర్ అయాన్ ముఖర్జీ అప్రోచ్ అయినట్లు బాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. షూటింగ్ మొదలుకావడానికి మరో ఎనిమిది నెలల వరకు టైమ్ ఉండటం దీపికా ఈ సినిమాలో నటిం చడానికి అంగీకరించినట్లు సమాచారం. దాదాపు ఐదు వందల కోట్ల బడ్జెట్‌తో బ్రహ్మాస్త్ర 2ను తెరకెక్కించనున్నట్లు సమాచారం.

## బిగ్‌బాస్ 10లోకి ఛర్మిల?

బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10 సెప్టెంబర్ సెకండ్ వీక్ నుంచి మొదలుకాబోతుంది. ఈ సీజన్‌లో కంటెస్టెంట్స్‌గా పాల్గొనే సెలిబ్రిటీలు ఎవరన్నది అభిమానుల్లో ఆసక్తికరంగా మారింది. పలువురు యాంకర్లు, టీవీ, సినిమా యాక్టర్ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. అందులో తెలుగు యాంకర్ ఛర్మిల కూడా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హయ్యెస్ట్ రెమ్యూనరేషన్‌తో ఈ యాంకర్ బిగ్‌బాస్ హౌజ్‌లోకి అడుగుపెట్టనున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ రూమర్లపై యాంకర్ ఛర్మిల ఇన్‌స్టాగ్రామ్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. ఈ వార్తల్లో నిజం లేదని చెప్పింది. నేను బిగ్‌బాస్ 10లో పార్టిసిపేట్ చేయనున్నట్లు, హౌజ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు వస్తోన్న వార్తలన్నీ ఫేక్. అవన్నీ పుకార్లే. నేను బిగ్‌బాస్‌కు వెళ్లడం లేదు అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ పెట్టింది. ఛర్మిల బిగ్‌బాస్‌లో పాల్గొనబోతున్నట్లు ఓ మీడియా సంస్థ రాసిన ఆర్టికల్‌ను ఈ పోస్ట్‌కు జోడించింది.

## బాలీవుడ్‌లోకి రీ ఎంట్రీ?

భాగ్యశ్రీ బోర్సే సినీ ప్రయాణం బాలీవుడ్ సినిమాలతో మొదలైంది. బెంగళూరు డేస్‌కు రీమేక్‌గా తెరకెక్కిన యారియన్ 2 తో ఫస్ట్ టైమ్ కెమెరా ముందుకొచ్చింది. ఆ తర్వాత చందూ ఛాంపియన్‌లో నటించింది. ఈ రెండు సినిమాల్లో గెస్ట్ రోల్స్ చేసింది. బాలీవుడ్‌లో అనుకున్న స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో టాలీవుడ్‌కు షిఫ్టయ్యింది. ఈ బ్యూటీ దాదాపు నాలుగేళ్ల తర్వాత బాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇవ్వబోతుంది. ఓ వయలెంట్ లవ్‌స్టోరీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఆదిత్య రాయ్ కపూర్ హీరోగా సీనియర్ డైరెక్టర్ మిలాప్ జవేరి దర్శకత్వంలో ఓ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సేను హీరోయిన్‌గా మేకర్స్ ఫైనల్ చేశారు.



## రిలీజ్‌కు ముందే మూవీ లీక్

హాలీవుడ్ స్టార్ హీరో జేసన్ స్టాథమ్ కొత్త సినిమా రిలీజ్‌కు ముందే లీకయ్యింది. ఈ సంఘటన హాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జేసన్ నటించిన మ్యూటినీ ఆగస్ట్ 21న థియేటర్లలో రిలీజ్ కాబోతుంది. హ్యూమన్ ట్రాఫికింగ్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు జీన్ ఫ్రాంకోయిస్ రిచెట్ దర్శకత్వం వహించారు. రిలీజ్‌కు రెండు రోజుల ముందు ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఫ్రీ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. ఫుల్ మూవీ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో దర్శనమివ్వడంతో సినిమా లవర్స్ షాకయ్యారు. తమ పొరపాటును గుర్తించిన ఓటీటీ సినిమాను తొలగించింది.

## సుస్మిత నిర్మాతగా వెబ్ సిరీస్

మన శంకరవరప్రసాద్‌గారుతో నిర్మాతగా బిగ్గెస్ట్ సక్సెస్‌ను అందుకున్న మెగా డాటర్ సుస్మిత కొణిదెల ఓ వెబ్‌సిరీస్‌ను నిర్మించింది. ఈ సిరీస్‌కు సుకుమార్ శిష్యుడు దర్శకత్వం వహించాడు. జగమే సంగీతం పేరుతో రూపొందిన ఈ వెబ్‌సిరీస్ సెప్టెంబర్ 4 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సిరీస్‌లో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, మంధుబాల, అక్షయ్ లగుసాని, సుస్మితా శెట్టి కీలక పాత్రల్లో నటించారు. కర్ణాటక సంగీతం బ్యాక్‌డ్రాప్‌లో ఎమోషనల్ మ్యూజికల్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతోంది. రాజకీయంగా మెగా ఫ్యామిలీతో ప్రకాష్ రాజ్‌కు మధ్య విభేదాలు నడుస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌తో పాటు నాగబాబుపై పలుమార్లు ప్రకాష్‌రాజ్ విమర్శలు చేశారు. వాటితో సంబంధం లేకుండా ప్రకాష్ రాజ్ లీడ్ రోల్ చిరంజీవి కూతురు సుస్మిత వెబ్‌సిరీస్‌ను నిర్మించడం ఆసక్తికరంగా మారింది.





Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.